# ప్రణవ పద్మాకరం

శ్రీ ప్రణవ పీఠం వారి అంతర్జాల ఆధ్యాత్మిక మాస పత్రిక

ఏలూరు

జూన్, 2025





# ఆపరేషన్ సిందూర్

## అహింసా పరమో ధర్మః, ధర్మ హింసా తథైవ చ

# ప్రణవ పద్మాకరం

శ్రీ ప్రణవ పీఠం వారి అంతర్జాల ఆధ్యాత్మిక మాస పత్రిక

ఏలూరు

జూన్ , 2025

సంపుటి-4

సంచిక-6

## విషయ సూచిక


| | | |
|---|---|---|
| 01 | సంపాదకీయం | బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ |
| 04 | శ్రీ గణేశ పురాణం | శ్రీమతి పాలగుమ్మి శ్రీవిద్య |
| 05 | శ్రీ వేంకటేశ్వర రహస్యం | శ్రీమతి నిడుముక్కల శ్రీకళ |
| 06 | పురాణంలో మహిళలు | శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం |
| 07 | ఐశ్వర్యయోగం | బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ |
| 08 | ఋషిచరిత్ర | శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం |
| 09 | కాశీ కథలు | శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం |
| 10 | స్తోత్రమాలిక | బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ |
| 12 | గురుదేవుల జీవన కవనము | శ్రీ ప్రణవపీఠం శిష్యబృందం |

శ్రీ మహాగణాధిపతయే నమః శ్రీ గురుభ్యోనమః శ్రీ మాత్రేనమః

పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారి ప్రవచనముల కొఱకు, శ్రీ ప్రణవపీఠం సమాచారము కొఱకు క్రింద ఇవ్వబడిన వెబ్సైటు ను సందర్శించగలరు.

https://srivaddipartipadmakar.org

© All copyrights are reserved with Sri Pranava Peetam, Eluru.




యజ్ఞముల ద్వారా, అగ్నికార్యముల ద్వారా పరమాత్మతో మనలను అనుసంధానం చేస్తాడు పంచభూతదివ్యస్వరూపుడు అగ్నిభగవానుడు.ఆ అగ్నిభగవానుని ద్వారా వశిష్ఠునికి చెప్పబడి వేదవ్యాసునిచే లోకానికి అందించబడినది ఈ అగ్నిపురాణం. సంక్షిప్తంగా నవాహ (౯ రోజుల) పారాయణమునకు వీలుగా అభినవశుక, ప్రవచననిధి పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు, వారి దివ్యాశీస్సులతో తమ శిష్యులచే సంకలం చేయించిన ఈ గ్రంథాన్ని భక్తిశ్రద్ధలతో పారాయణ చేసినవారికి సమస్త వాస్తుదోషాలు, శత్రుపీడలు తొలగి, భయంకర కష్టాల్లోంచి బయటపడతారు. పుష్కరంలో స్నానం చేసి నూరు కపిలగోవులను దానం చేసిన మహాఫలితం పొందుతారు.

పూజ్య గురుదేవులు అందించిన పుస్తకముల కొఱకు:

https://shop.srivaddipartipadmakar.org

శ్రీ ప్రణవపీఠం

सत्यं वद - धर्मं चर

ఏలూరు

ప్రణవ పద్మాకరం
శ్రీ ప్రణవపీఠం వారి మాస పత్రిక
ఏలూరు

# సంపాదకీయం

## ఆనందభారతం



శ్లో॥ అర్థాగమో నిత్యమరోగితా చ ప్రియా చ భార్యా ప్రియవాదినీ చ
వశ్యశ్చపుత్రోర్థకరీ చ విద్యా షడ్జీవలోకస్య సుఖాని రాజన్ ॥

(మహాభారతం – ఉద్యోగపర్వం)


నిత్యం కావలసినంత దబ్బుండటం, రోగాలు లేకుండటం, ప్రేమగా మాట్లాడే భార్య, తల్లిదండ్రుల మాటవినే పిల్లలు, ధనసంపాదనకు ఉపయోగపడే చదువు —— ఈ ఆరు మానవ జీవనానికి సుఖాన్ని, సంతోషాన్ని కలిగించే అమూల్య సంపదలు. ఆరోగ్యం లేకపోతే ఎన్ని ఉన్నా అవి వ్యర్థమే.మన పూర్వులు ఆరోగ్యంగా, సుఖంగా ఎక్కువ కాలం జీవించారని పురాణేతిహాసాల వల్ల తెలుస్తున్నది. ప్రస్తుత కాలం కాలుష్యమయమైపోయినది. క్రొత్త క్రొత్త రోగాలు వస్తున్నాయి. ఈ కాలంలో సంపూర్ణ ఆరోగ్యవంతులు అరుదు. కరోనా వల్ల ప్రపంచం ఎంత ఇబ్బంది పడిందో అందరికి తెలుసు. ఎందరో మహానుభావుల దయవల్ల, ఈశ్వరకటాక్షం వల్ల అందులో నుండి బయటపడ్డాము. తగు జాగ్రత్తలు తీసుకొని ముందుకుసాగాలి.ప్రస్తుతం మన దేశం ఎదుర్కొంటున్న మరొక ఇబ్బంది,పాకిస్థాన్‌తో ప్రత్యక్ష, పరోక్ష యుద్ధం. ఈ క్లిష్ట సమయంలో మనం ధైర్యంగా దేశం కోసం నిలబడాలి. మన భద్రత కోసం దేశ సైనికులు, విష్ణు స్వరూపుడైన నరేంద్రమోడీ గారి ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తున్నది. మనం వారికి అండగా నిలబడాలి. ఐకమత్యంతో నిలబడి ధీర భారతీయులు దేశ గౌరవాన్ని, సమగ్రతను కాపాడుకోవాలి. ఆనంద భారత అభివృద్ధికి అనేక మంగళాశాసనాలు చేస్తున్నాను....

వద్దిపర్తి పద్మాకర్

# ప్రణవ పద్మాకరం

శ్రీ ప్రణవపీఠం వారి మాస పత్రిక

ఏలూరు



శ్రీ ప్రణవపీఠం వారి

## విద్యా నిధి

ఏలూరు



## సంక్షిప్త రామాయణ పోటీలు

తింటూ రామయను, తినకున్న రామయను తినిపిస్తూ రామయను తింటూ రామయను, తినకున్న రామయను తినిపిస్తూ రామయను రాం రాం రాం నీవు తినిపిస్తూ రామయను రాం రాం రాం రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రాం రాం రాం శ్రీ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రామ రాం రాం

శ్రీ మహా గణాధిపతయే నమః　　　శ్రీ మాత్రేనమః　　　శ్రీ గురుభ్యోనమః

పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారి ఆశీస్సులతో ప్రణవ పీఠం విద్యానిధి బృందం సంక్షిప్త రామాయణ పోటీలు నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి న్యాయనిర్ణేతలు గా వ్యవహరించిన వారు:




శ్రీమతి భ్రమరాంబిక గారు
శ్రీ సోమయాజులు గారు
శ్రీ భోగ పప్పు గారు
శ్రీమతి మహతి తేజశ్రీ గారు




ఈ పోటీల బాలరామ, జానకీరామ అని రెండు విభాగములలో నిర్వహించడం జరిగింది. బాలరామ విభాగం లో బాల, బాలికలకు, జానకీరామ విభాగంలో పెద్దలకు రెండు దశలలో పోటీలు నిర్వహించడం జరిగింది. అనేక మంది ఈ పోటీలో పాల్గొన్నారు. విజేతలకు నగదు బహుమతి కూడా అందజేసారు. మొదటి విజేతకు 3000 రూపాయలు, రెండవ విజేతకు 2000 రూపాయలు, మూడవ విజేతకు వెయ్యి రూపాయలు బహుమనం లభించింది.

| బాలరామ విభాగ విజేతలు : | జానకీరామ విభాగ విజేతలు : |
|---|---|
| చి. శివాదిత్య | శ్రీమతి. ఉమా మహేశ్వరి |
| చి. శ్రీ కృతి అనఘ | శ్రీమతి. స్వర్ణ శ్రీవల్లి |
| చి. లలిత శ్రీ విద్య | శ్రీమతి. ఉషా పిల్లి |

గురుదేవులు విజేతలకు, న్యాయనిర్ణేతలకు, నిర్వాహకులకు మంగళాశాసనములు తెలియజేసారు

ప్రణవ పద్మాకరం
శ్రీ ప్రణవపీఠం వారి మాస పత్రిక
ఏలూరు

శ్రీ ప్రణవపీఠం వారి
గుడి-బడి
ఏలూరు

# గుడి -బడి (తిరుపతి బృందం )

పూజ్య గురుదేవులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారి పిలుపు మేరకు  తిరుపతి గుడి -బడి బృందం తిరుపతి లోని అనేక పురాతన ఆలయములను శుభ్రం చేసింది. అక్కడితో ఆగకుండా గురుదేవుల అనుగ్రహంతో ప్రతి నెలా పౌర్ణమి నాడు శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులకూ, తిరుపతి లోని అన్నార్ధులకూ భోజనం సమకూరుస్తున్నారు.వారు చేస్తున్న నారాయణ సేవకు గురువుగారు అనేక మంగళా శాసనములు చేసారు.తిరుపతి బృందానికి ఆశీస్సులు అందించారు






ప్రణవ పద్మాకరం
శ్రీ ప్రణవపీఠం వారి మాస పత్రిక
ఏలూరు

# శ్రీ గణేశ పురాణం



శివానుగ్రహం ఉంటే నక్క కూడా సింహాన్ని జయించగలరు. పిల్లి పులిని చంపగలరు. శివుడిచ్చిన గండ్రగొడ్డలిని శివపుత్రుడైన గణపతిపై ప్రయోగించి నీవాతనిని జయించగలిగావు. నాయనా! రామా! గణపతి దివ్యప్రభావం నీకు పూర్తిగా తెలియదు. గణేశుడు నీ బోటివారిని లక్షకోట్లను కూడా చాలా తేలికగా జయించగలడు.

శ్లోII జితేంద్రియాణాం ప్రవరో నహి హంతిచ మక్షికామ్ II

ఈ గణపతి ఇంద్రియాలను జయించినవారిలో గొప్పవాడు. అందుకే అనవసరంగా ఈగను కూడా చంపడు. ఈ మహాత్ముడు తేజస్సులో శ్రీకృష్ణునికి సమానుడు. కృష్ణాంశతో జన్మించినవాడు. పైగా ఆదిపూజ్యుడు. ముందుగా గణపతిని పూజించాకే తక్కిన దేవతలను పూజించాలని శ్రీకృష్ణుడు, శంకరుడు వంటి దేవతలందరూ నియమం ఏర్పాటు చేసారు. ఇలా పలికి పార్వతి అంతకంతకు కోపం పెరుగుతుండగా రాముని తీవ్రంగా చూసింది.పార్వతికోపం జగత్ప్రళయం కాగలదని భావించిన శ్రీమహావిష్ణువు వామనరూపం ధరించి అక్కడ ప్రత్యక్షమయ్యాడు. అందరూ ఆయనకు నమస్కరించారు. కృష్ణుడు వారితో ఇలా అన్నాడు — ఇక్కడి ప్రళయాన్ని ఆపడానికి నేను రావలసి వచ్చింది. ఈ రాముడు నాకు కూడా శిష్యుడే. తొందరపడి గణపతి దంతాన్ని విరగగొట్టి అపకారం చేసినప్పటికీ ఈతడు సంపూర్ణ గురు భక్తుడు.

శ్లోII గురుః తస్మాచ్ఛత గుణో విద్యా మంత్రప్రదాయకః
అజ్ఞాన తిమిరాచ్ఛన్నం జ్ఞాన దీపేన చక్షుషా
యః సర్వార్థం దర్శయతి తత్పరో నైవ బాంధవః

(బ్ర.వై.పు.తృతీయ ఖండం.అ.44.శ్లో.63,64)

.. ఇంకా ఉంది

ప్రణవ పద్మాకరం
శ్రీ ప్రణవపీఠం వారి మాస పత్రిక
ఏలూరు

# శ్రీ వేంకటేశ్వర రహస్యము

## బ్రహ్మోత్సవాలు

శ్లోII విద్యానాం వేదవిద్యేవ మంత్రాణాం ప్రణవో యథా
ప్రాణవత్ ప్రియ వస్తూనాం, ధేనూనాం కామధేనువత్
తథా వేంకట శైలేంద్రః క్షేత్రాణాముత్తమోత్తమః II

(స్కాం.పు.వేం.మా.అ.17.శ్లో.10,11)


విద్యలలో వేద విద్య గొప్పది. మంత్రాలలో ప్రణవం ఉత్తమోత్తమం. ప్రియ వస్తువులలో ప్రాణం చాలా ప్రియమైనది. ఆవులలో కామధేనువు ఉత్తమం. అలాగే క్షేత్రాలలో ఉత్తమోత్తమ క్షేత్రం శ్రీ వేంకటాచలం. నాగులలో శేషుడు, పక్షులలో గరుడుడు, దేవతలతో విష్ణువు, జీవులలో విప్రుడు ఎలా గొప్పవారో, క్షేత్రాలలో వేంకటాద్రి అటువంటి ఉత్తమ క్షేత్రం. చెట్లలో కల్పవృక్షం గొప్పది. మిత్రులలో భార్య గొప్పది. తీర్థాలలో గంగ గొప్పది. కాంతివంతులలో సూర్యుడు గొప్పవాడు. ఆయుధాలలో వజ్రాయుధం గొప్పది. లోహాలలో బంగారం గొప్పది. వైష్ణవులలో రుద్రుడు గొప్పవాడు. రత్నాలలో కౌస్తుభమణి గొప్పది. అలాగే క్షేత్రాలలో వేంకటాద్రి గొప్పది. దీనితో సమానమైన క్షేత్రం మరొకటి లేదు.

శ్లోII నానేన సదృశో లోకే విష్ణుప్రీతి వివర్ధనః II

(స్కాం.పు.వేం.మా.అ.17.శ్లో.16)

విష్ణువునకు ప్రీతిని పెంచే క్షేత్రాలలో వేంకటాచలానికి సాటివచ్చే క్షేత్రం లేదు. వైశాఖమాసంతో సమానమైన మాసము, కృతయుగంతో సమానమైన యుగం, వేదంతో సమానమైన శాస్త్రం, గంగతో సమానమైన తీర్థం లేవు. అలాగే వేంకటాచలానికి సాటి అయిన క్షేత్రం లేనే లేదు.

....ఇంకా ఉంది



ప్రణవ పద్మాకరం
శ్రీ ప్రణవపీఠం వారి మాస పత్రిక
ఏలూరు

# పురాణం లో మహిళలు

## దేవహూతి



తల్లి మరింత అడిగినప్పుడు, కపిల దేవహూతికి భక్తి యోగం, తత్త్వజ్ఞానం, సృష్టి రహస్యం, చట్టం, ప్రకృతి మరియు మనిషి యొక్క లక్షణాలు, ఆత్మస్వరూపం, జీవిలో ఆత్మ-సాక్షాత్కారం, ప్రకృతి మరియు మనిషి వేరు, కాలం గమనం, శరీరాల సృష్టి ప్రక్రియ, జీవి పుట్టుక, జీవి యొక్క వివిధ స్థితులు, మరణం మరియు మోక్షాన్ని పొందే మార్గం గురించి ప్రతిదీ వివరంగా వివరించాడు. చివరికి కపిలుడు దేవహూతితో "అమ్మా! నేను నీకు బోధించిన సత్యం ఒక పరమ రహస్యం. దానిని యోగులకు మాత్రమే బోధించాలి. దుష్టులకు, అనైతిక పనులు చేసేవారికి, భక్తి లేనివారికి, భార్య, కొడుకు, సంపద పట్ల ద్వేషం ఉన్నవారికి లేదా దేవుడిని ద్వేషించేవారికి చెప్పకూడదు. అలాంటి వారికి చెప్పడం అరణ్యంలో ఏడవడం లాంటిది. ఈ జ్ఞానోదయం విజయవంతం కావాలంటే, స్వీకరించేవాడు స్వచ్ఛంగా ఉండటం కూడా ముఖ్యం. విశ్వాసం, భక్తి, నైతికత, శాంతి, వైరాగ్యం మొదలైన లక్షణాలు ఉన్నవాడు మాత్రమే ఉపదేశానికి అర్హుడు మరియు అతనికి ఇవ్వబడిన బోధనలు విజయవంతమవుతాయి.కపిల నుండి ఈ జ్ఞానమంతా పొందిన తరువాత, దేవహూతి అతన్ని వివిధ విధాలుగా స్తుతిస్తాడు- "ఓ ప్రభూ! సృష్టికర్త అయిన బ్రహ్మ నీ నాభి కమలం నుండి పుట్టినప్పటికీ నీ భ్రాంతిని అర్థం చేసుకోలేకపోతున్నాడు. నా గత పుణ్యకార్యాల వల్లనే నువ్వు నా గర్భమందు జన్మించి నా జన్మను ధన్యపరిచావు. చెడును బోధించడానికి మరియు గొప్పవారిని రక్షించడానికి మీరు అవతారం తీసుకుంటారు. ఇప్పుడు మీరు జ్ఞాన మార్గాన్ని సులభంగా వివరించడానికి అవతరించారు. ఓ పరమాత్మ, పరమ బ్రహ్మ, వేదాల ప్రతిరూపం, నీకు మళ్ళీ మళ్ళీ నమస్కరిస్తున్నాను." కపిల తన తల్లిని ఆశీర్వదించి వెళ్ళిపోతాడు. అప్పుడు దేవహూతి అన్నింటినీ విడిచిపెట్టి సరస్వతి నది ఒడ్డున ఉన్న బిందు సరోవరం ఒడ్డుకు వెళ్ళి తపోదీక్షలో మునిగిపోతుంది. ఆమె ఏకాగ్రమైన మనస్సుతో, నిర్మలమైన మనస్సుతో శ్రీ మహావిష్ణువు పాదపద్మములను ధ్యానిస్తుంది. అప్పుడు ఆమె బ్రహ్మజ్ఞానాన్ని పొంది విష్ణువులో లీనమవుతుంది. ఆమె మోక్షాన్ని పొందిన ప్రదేశం పవిత్రస్థలం సిద్ధాశ్రమంగా ప్రసిద్ధి చెందింది. ఆమెను భార్యగా పొందడానికి, కర్దముడు వంటి ముని పదివేల సంవత్సరాలు తపస్సు చేయవలసి వచ్చింది. దేవుడు స్వయంగా తన బోధనలను వినడానికి అర్హుడని భావించి, మొత్తం సృష్టి యొక్క రహస్యాలను ఆమెకు చెప్పాడు, ఎవరి గర్భం నుండి అతను జన్మించాడో, ఆ గొప్ప విశ్వాసి యొక్క భార్య దేవహూతి. భాగవత పురాణంలో కపిలుడు మరియు దేవహూతి మధ్య జరిగిన సంభాషణను చదివిన లేదా విన్న వ్యక్తి బుద్ధి స్వచ్ఛమవుతుంది మరియు అతను విష్ణువు యొక్క పాదపద్మములను పొందుతాడు.

ప్రణవ పద్మాకరం
శ్రీ ప్రణవపీఠం వారి మాస పత్రిక
ఏలూరు

# ఐశ్వర్యయోగం

శ్రీ మహాగణాధిపతయేనమః శ్రీ మాత్రేనమః శ్రీ గురుభ్యోనమః

ఆరోగ్యమే ఐశ్వర్యంగా భావించి జీవించే భక్తజనావళికి ఈ ఐశ్వర్యయోగం అమృతకలశం. సద్భక్తుల హృదయాలలో చేరిన మాలిన్యాన్ని తొలగించడానికి, సకల ఆరోగ్యసంపదలు అందరికీ అందజేయడానికి, శ్రీ లలితాసహస్రనామాలనే కుసుమాలను ఐశ్వర్యయోగంగా మలచారు సద్గురువులు బ్రహ్మశ్రీ వద్దిపర్తి పద్మాకర్ గారు. లలితా సహస్రనామాలు అందరికీ సుపరిచితమే కానీ, ఏ నామాన్ని పారాయణం చేస్తే, తమ జీవనగమనాన్ని మార్చుకోవచ్చో తెలియజేసేదే ఐశ్వర్యయోగం. సమస్త జనులకు ఇది దివ్య ఔషధము

## 344 . క్షయవృద్ధివినిర్ముక్తా (ఓం ఐం హ్రీం శ్రీం క్షయవృద్ధివినిర్ముక్తాయై నమః)



అమ్మవారికి రూపం, గుణం, కర్మ లేవు. నిర్గుణ, అయినప్పటికీ గుణరూపకర్మలు ధరించి మనకు దర్శనం ఇస్తున్నది. అమ్మది దివ్యమంగళరూపం, స్వేచ్ఛారూపం, స్వయం భూ రూపం కాబట్టి క్షయం అనగా క్షీణనాశనాదులు కాని, వృద్ధి (పెరగడం వంటివి) కాని అమ్మవారికి ఉండవు. హాని వృద్ధుల నుండి విముక్తిని పొందిన అమ్మకు ఈ నామం సరియైనది. వేదాలు, స్మృతులు పరబ్రహ్మమును వర్ణిస్తూ అజో నిత్యః శాశ్వతోఽయం పురాణః అంటున్నాయి. అజః — పుట్టుకలేనిది. నిత్యః — ఎల్లప్పుడూ ఉండునది. శాశ్వతము అనగా నశించనిది. అందువల్ల అమ్మను ఈ నామంతో వాగ్దేవతలు స్తుతించాయి.


### మంత్రప్రయోగవిధానం — ఫలితం

81 రోజులపాటు భక్తిశ్రద్ధలతో ఉదయం 8 గంటలలోపు ఈ మంత్రాన్ని జపిస్తే మంచి పదవి లభిస్తుంది. ఈ 81 రోజులు దర్భాసనంపై కూర్చొని రోజుకు 108 సార్లు జపించాలి. ఊరుదాటి వెళ్ళరాదు. అలా నియమంతో జపిస్తే మహాపదవి లభిస్తుంది. 27 రోజులు, రోజుకు 1008 సార్లు సూర్యోదయం లేక సూర్యాస్తమయ సమయాల్లో సూర్యునికి ఎదురుగా నిలబడి జపిస్తే మంచి ఉద్యోగం లభిస్తుంది. ఈ 27 రోజులూ శాకాహారం ఒంటిపూట స్వీకరించాలి. రాత్రి ఫలహారం చేయవచ్చు. 41 రోజులు జపిస్తే మంచిది. అమ్మవారి పటానికి జపం అయ్యాక బెల్లం నివేదించాలి. ఇంట్లో తమ మాటలు ఎవరూ పట్టించుకోవడం లేదని బాధపడేవారు నిత్యం 27 సార్లు దీన్ని జపిస్తే చాలు. అందరూ అనుకూలం అవుతారు.

... మరొక నామార్థ వివరణ వచ్చే సంచికలో

## ఋషి చరిత్ర

# కణ్వుడు



కణ్వమహర్షి గురించి వేదాలలో అనేక కథలు ప్రస్తావించబడ్డాయి. ఆయన గొప్ప తపస్వి, జ్ఞాని అని ప్రతీతి. కణ్వమహర్షి ఆశ్రమం ఒక విద్యా కేంద్రంగా విలసిల్లింది. ఎందరో శిష్యులు అక్కడ విద్యాభ్యాసం చేసారు. ఆయన బోధనలు ధర్మం, న్యాయం, మానవతా విలువలు మొదలైన వాటిపై ఆధారపడి ఉండేవి. కణ్వమహర్షి జీవితం ఒక దివ్యగాథ. ఆయన నిస్వార్ధ సేవ, త్యాగం, జ్ఞాన తృష్ణ మనకు ఆదర్శం.శకుంతల కథలో కూడా కణ్వమహర్షి ప్రస్తావన ఉంది. విశ్వామిత్రుడు, మేనకల కుమార్తె అయిన శకుంతలను కణ్వమహర్షి తన ఆశ్రమంలో పెంచుకున్నాడు. దుష్యంతుడు, శకుంతలల కథ మహాభారతంలో ఒక ముఖ్యమైన ఘట్టం. కణ్వమహర్షి శకుంతలను సొంత కూతురిలాగా చూసుకున్నారు. ఆమెను దుష్యంతుడి వద్దకు పంపినప్పుడు ఆమెకు ధర్మం గురించి ఎన్నో నీతులు చెప్పారు. కణ్వమహర్షి పాత్ర శకుంతల కథలో ఒక కీలకమైనది. ఆయన చూపిన ప్రేమ, కరుణ, బాధ్యత ఎప్పటికీ గుర్తుండిపోయేవి. కణ్వమహర్షి బోధనలు మానవ జీవితానికి ఎంతో విలువైనవి. ఆయన ధర్మం, న్యాయం, సత్యం వంటి విలువలకు ప్రాధాన్యతనిచ్చారు. ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాలను సక్రమంగా నిర్వహించాలని ఆయన బోధించారు. కణ్వమహర్షి ప్రేమ, దయ, కరుణ వంటి మానవతా విలువలను కూడా బోధించారు. ఆయన దృష్టిలో గురువు స్థానం చాలా గొప్పది. గురువు శిష్యులకు సరైన మార్గనిర్దేశం చేయాలి. గురువు యొక్క బాధ్యత శిష్యులను సన్మార్గంలో నడిపించడమేనని ఆయన విశ్వసించారు. కణ్వమహర్షి జీవితం నేటి సమాజంలో కూడా ఎంతో ప్రాధాన్యతను కలిగి ఉంది. కణ్వమహర్షి గొప్ప గురువు, ఋషి. ఆయన జీవితం, బోధనలు మనకు ఎంతో స్ఫూర్తినిస్తాయి. విశ్వశ్రేయస్సును కాంక్షించి, అదే లక్ష్యంగా తపోదృష్టితో అనేక రహస్యాలను దర్శించి, మనకు ప్రసాదించిన మహర్షులలో ఒకనిగా కణ్వుడు, సుప్రసిద్ధుడు. కారుణ్య దృష్టి, తపోజీవనుల మనస్సంపదకి దృష్టాంతంగా నిలుస్తుంది. మహాతపస్విగా, బ్రహ్మనిష్ఠునిగా, ధర్మప్రవక్తగా కణ్వుడు నిత్యస్మరణీయుడు, ఆరాధ్యుడు.

ప్రణవ పద్మాకరం
శ్రీ ప్రణవపీఠం వారి మాస పత్రిక
ఏలూరు

# కాశీ కథలు

## దివోదాసుని వృత్తాంతం



మరునాడు ఆ వృద్ధ బ్రాహ్మణుడిని సగౌరవముగా పిలిపించి పట్టువస్త్రములను,బంగారు నాణెములను సమర్పించి ఏకాంతములో ముచ్చటించెను.ఓ బ్రాహ్మణోత్తమా మీరు వేదపండితులు సర్వమూ తెలిసినవారు, మహా జ్ఞానము కలిగిన వారు,నేను అడిగిన విషయములను యధార్థముగా తెలుపుడు అని దివోదాసు ప్రార్థించెను.ఓ బ్రాహ్మణ శ్రేష్ఠ ! నీవు మహాత్ముడవు నీవంటి ఉత్తమ తత్వవేత్తను నేను ఇప్పటి వరకు కాశీ పట్టణంలో చూడలేదు.నీవు ఉత్తమమైన లక్షణములు కలిగిన మహా తపస్వివి , నీకు తెలియనిది లేదు. ఓ మహాత్మా !నేను నిన్ను కొన్ని విషయముల గురించి అడిగెదను దయ ఉంచి తెలుపుము అని రాజు గణపతిని ఈ విధంగా ప్రార్థించెను.ఓ బ్రాహ్మణోత్తమా నేను రాజులకంటే గొప్ప రాజును ,గొప్పగా ఈ భూమిని పరిపాలించి దివ్యభోగములను అనుభవించాను.దుష్టులు అందరినీ శిక్షించాను,రాజ్య ప్రజలను సొంత బిడ్డలకంటే గొప్పగా కాపాడాను. బ్రాహ్మణుల పాదములను అర్చించాను,ఇలా నేను చేసినవని చెప్పకొనుట వలన ఎటువంటి ప్రయోజనమూ లేదు, ఇది మీకు చెప్పటం అహంకారం వలన మాత్రం కాదు .ఇప్పుడు నా మనసు అన్ని కర్మల యందు విరక్తితో ఉన్నది, భోగముల పట్ల రాజ్యము పట్ల కొంత ఆసక్తి తగ్గింది, కానీ నన్ను నమ్మిన ప్రజల గురించి నేను ఈ రాజ్యమును పాలిస్తూ ఉన్నాను. నాకు శుభం కలుగు విధముగా ఏదైనా చెప్పగలరు అని ప్రార్థించెను. వృద్ధ బ్రాహ్మణ రూపంలో ఉన్న గణపతి దివోదాసు చెప్పినది విని ఈ విధముగా పలికెను ఓ మహారాజా ! అత్యంత అల్ప విషయం అయినా ఏకాంతమున అడిగినప్పడు ఖచ్చితముగా పండితుడైనవాడు సమాధానం చెప్పాలి. సందేహములన్నింటిని వదిలేయి నేను నీకు తగు ఉపాయములను సూచిస్తాను. నీ మనసులో ఉన్న దిగులు బాధ మొత్తం తొలగించే ప్రయత్నం చేస్తాను. ఓ మహారాజా!నువ్వు మహా పరాక్రమవంతుడవు గొప్ప శక్తివంతుడవు, రాజ్యమును అద్భుతంగా పరిపాలించిన రాజువు,నీకు సాటి మరొకరు ఈ లోకంలో లేరు.నీవు చంద్రుడి వలే శీతలత్వం కలిగినవాడివి,సూర్యతేజస్సు కలిగినవాడివి అగ్నివలే ప్రతాపం కలిగినవాడివి, నీ గుణగణములను ఎంత ప్రశంసించినను

.ఇంకావుంది

# స్తోత్రమాలిక

## శ్రీ గణనాయకాష్టకమ్

1. ఏకదంతం మహాకాయం తప్తకాంచనసన్నిభమ్ I

లంబోదరం విశాలాక్షం వందేహం గణనాయకమ్ II

2. మౌంజీ కృష్ణాజినధరం నాగయజ్ఞోపవీతినమ్ I

బాలేందుశకలం మౌళౌ వందేహం గణనాయకమ్ II

3. చిత్రరత్నవిచిత్రాంగం చిత్రమాలా విభూషితమ్ I

కామరూపధరం దేవం వందే హం గణనాయకమ్ II

4. గజవక్త్రం సురశ్రేష్ఠం కర్ణచామర భూషితమ్ I

పాశాంకుశధరం దేవం వందేహం గణనాయకమ్ II

5. మూషకోత్తమమారుహ్య దేవాసురమహాహవే I

యోద్ధుకామం మహావీరం వందేహం గణనాయకమ్ II

6. యక్షకిన్నర గంధర్వ సిద్ధవిద్యాధరైస్సదా I

స్తూయమానం మహాబాహుం వందేహం గణనాయకమ్ II

౭. అంబికాహృదయానందం మాతృభిః పరివేష్టితమ్ l

భక్తప్రియం మదోన్మత్తం వందేహం గణనాయకమ్ ll

8. సర్వవిఘ్నహరం దేవం సర్వవిఘ్న వివర్జితమ్ l

సర్వసిద్ధిప్రదాతారం వందేహం గణనాయకమ్ ll

గణాష్టకమిదం పుణ్యం యః పఠేత్ సతతం నరఃl

సిద్ధ్యంతి సర్వకార్యాణి విద్యావాన్ ధనవాన్ భవేత్ ll



ప్రణవ పద్మాకరం
శ్రీ ప్రణవపీఠం వారి మాస పత్రిక
ఏలూరు

# గురుదేవుల జీవన కవనము

## త్రింశతిః అధ్యాయః



ఉద్యోగం చేస్తున్న కళాశాలలో గురువు గారు యాత్ర కోసం పెట్టుకున్న సెలవు చీటీ ప్రిన్సిపాలు గారికి చేరలేదు అందువల్ల యాత్ర ముగించి కళాశాలకు వచ్చిన పద్మాకర్ గారిని సమాధానము చెప్పమని యాజమాన్యం కోరింది.విధి నిర్వహణ లో జరిగిన పొరపాటుకు గురువుగారు రాజీనామా చేసారు. నిజానికి ఇది పొరపాటు కాదు అమ్మ వారి యొక్క దివ్య సంకల్పము . గురుదేవులు ఎప్పటికీ పొరపాటుగా ఏ పనీ చేయరు, వారు చేసే ప్రతి పని దైవ సంకల్పమే. అలా గురుదేవులు అమ్మ అనుగ్రహము వలన ఉద్యోగమునకు రాజీనామా సమర్పించారు.రాజీనామాను ఉపసంహరించుకోమని కొందరు కోరినా గురువు గారు తన నిర్ణయమును మార్చే ప్రసక్తి లేదని ఇంటికి వచ్చేసారు . ఇంటికి వచ్చాక పీఠమును స్థాపించాలని ఇంత నాటకము ఆడావా తల్లీ అని గురుదేవులు అమ్మను తలుచుకున్నారు.మనస్సులో అమ్మతో సంభాషించి పీఠం స్థాపించాలి అని ఒక దివ్య నిర్ణయం తీసుకున్నారు. కాకినాడకు చెందిన శ్రీమతి లలిత గారు పీఠం స్థాపించడానికి శ్రీ చక్రమును ఇస్తాను అని మాట ఇచ్చారు. ఆ తరువాత గురుదేవులు తమ స్వగృహము నందే రెండవ అంతస్తు లో 32 కిలోల మేరు యంత్రమును స్థాపించారు.పీఠం ప్రారంభ దశలో ఇదిఒక్కటే ఉండేది . పీఠం ప్రారంభించగానే అశేష సంఖ్యలో భక్త జనము దర్శనార్థము వచ్చారు . ఉద్యోగ సమస్యలు లేకపోవడం వలన గురుదేవులు ప్రవచనములు ,యాత్రలు ,శ్రీ చక్ర పూజలు చేస్తూ అమ్మవారిని పూజిస్తూ ఉండేవారు .అలా గురుదేవులు పీఠమును వారి గృహము లో రెండవ అంతస్తు లో ప్రారంభించారు

.. ఇంకా ఉంది